# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే భారీ నష్టం

**వరదలతో రైతులు, వ్యాపారులు నష్టపోయారు**

**ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని**

**జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్**



హుస్నాబాద్,జనత న్యూస్:మొంథా తుఫాన్ సమయంలో ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులు అలాగే పట్టణంలోని వ్యాపారస్తులు భారీగా నష్టపోయారని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి,హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్ అన్నారు.సోమవారం ఆయన హుస్నాబాద్ పట్టణం, మహ్మదాపూర్ గ్రామాల్లో వరద బాధిత రైతులను కలిసి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లు సకాలంలో జరగకపోవడం, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, నీటి పారుదల శాఖల నిర్లక్ష్యంతో పట్టణంలోని వందలాది ఇళ్లు, వర్తక దుకాణాలు నీటమునిగాయని విమర్శించారు.రైతుల పంటలతో పాటు వరద నీటిలో విలువైన వస్తువులు దెబ్బతిన్నాయని, బాధిత రైతులు, వ్యాపారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, ఒక కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కేవలం ప్రకటనలకు పరిమితం కాకుండా, నష్టపోయిన ప్రతి రైతు, వ్యాపారికి తక్షణ సాయం అందించాలన్నారు. రైతులు ధాన్యం తడవకుండా ఉచితంగా తాటిపత్రిలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, మహ్మదాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మొగిలయ్య, మాజీ ఎంపిటిసి పిట్టల సుధాకర్,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పిట్టల ప్రసాద్, దుద్దేడ రాజయ్య, జిల్లేల్ల సుధాకర్ రెడ్డి, పిట్టల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్‌లో నష్టపోయిన పంటల సర్వే ప్రారంభం




**రైతు భరోసా యాప్ ద్వారా ఆన్లైన్ నమోదు**

**ఏఈఓ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన**

చిగురుమామిడి,జనత న్యూస్:మెంథో తుఫాన్ కారణంగా మండలంలో కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో మండలవ్యాప్తంగా నష్టపోయిన పంటలపై వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు సర్వే ప్రారంభించామని మండల వ్యవసాయ శాఖ అధికారి మల్లేశం తెలిపారు.నష్టపోయిన పంటల వివరాలను రైతు భరోసా యాప్ ద్వారా జీపీఎస్‌తో అనుసంధానించి క్షేత్రస్థాయి ఫోటోలు తీసి ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు కలిసి రైతు భరోసా క్లస్టర్ ఏఈఓ లాగిన్ ద్వారా సర్వే వివరాలు అప్‌లోడ్ చేస్తున్నారని చెప్పారు.పంటలు నష్టపోయిన ప్రతి రైతు పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరిస్తోందని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపుతున్నారని మల్లేశం తెలిపారు.రైతులు తమ పంటలు నష్టపోయిన వివరాలను సంబంధిత గ్రామాల క్లస్టర్ ఏఈఓలకు వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ప్రజా నాయకుడు గీకురు రవీందర్...

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



చిగురుమామిడి, జనత న్యూస్: చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పాల్గొని బర్త్ డే కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గీకురు రవీందర్ పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడని, రెండుసార్లు సర్పంచ్ గా జడ్పిటిసి సభ్యునిగా ప్రజల మన్నన పొందిన ప్రజా నాయకుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే బలహీన వర్గాల నాయకుడని ప్రశంసించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి ఇంకను ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆశించారు. ఈ జన్మ దిన వేడుకలలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి గౌడ్, బీసీ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, చెల్పూరి విష్ణుమాచారి, బెజ్జంకి అంజయ్య, సిరవేణి సంపత్, పిట్టల రజనీకాంత్, నిలుగొండ దశరథం, చొప్పదండి సాయికుమార్, బీసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చాడ పరామర్శ



హుస్నాబాద్,జనత న్యూస్:గత నెల 29న మల్లంపల్లి గొల్లపల్లి నూతి వాగులో ఉధృతి అంచనా వేయలేక మల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామకృష్ణ, అక్కన్నపేట మండలానికి చెందిన మ్యాక్ ఉమా కుమార్తె అల్లుడు కల్పన ప్రణయ్ వాగులో కొట్టుకుపోయిన ఘటనలో మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తక్షణమే స్పందించి, తక్కువ ఎత్తులో ఉన్న లెవెల్ బ్రిడ్జిల స్థానంలో హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలని, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రామకృష్ణ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గడిపె మల్లేశ్, జాగిరి సత్యనారాయణ, గూడ పద్మ, జనగాం రాజ్‌కుమార్, చాడ శ్రీధర్ రెడ్డి, బత్తుల బాబు, అయిలేని మల్లారెడ్డి, గంగయ్య, సిద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

# గీకురు రవీందర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు



చిగురుమామిడి,జనత న్యూస్:చిగురుమామిడి మండల మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ జన్మదినం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ రవీందర్‌కు శాలువా కప్పి ఆశీర్వదించారు.రవీందర్‌కు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని అయన ఆకాంక్షించారు.అలాగే మండలంలోని వివిధ పార్టీల,సంఘాల నాయకులు గీకురు రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రానికి చెందిన నార్ల సరోజన అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం బెజ్జంకి ఒకటవ మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యం లో 60 వేల రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను మృతురాలి కూతురు కొలిపాక ప్రసన్న కు అందించినట్లు పొదుపు సంఘం వారు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట మహిళ సమితి అధ్యక్షురాలు రాపోలు విజయ, బెజ్జంకి సంఘం అధ్యక్షురాలు బోనగం వినోద, ఉపాధ్యక్షురాలు సంగ రవళి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ భవనాన్ని త్వరగా పూర్తి చేయండి

**బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలోని పాత ఎంఆర్ఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సమీకృత శాఖాహారం, మాంసాహారం మార్కెట్ భవన పనులను త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి లో భాగంగా రూ.2 కోట్ల 73 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనానికి అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ 2022 జనవరి 8న శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులు నిలిచిపోయాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్ భవన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజా వినియోగానికి అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు మేకల వికాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాంకింగ్ శిక్షణకు ఎంఓయు

**హుస్నాబాద్ డిగ్రీ కళాశాల,పోస్టల్ బ్యాంక్ అవగాహన ఒప్పందం**



హుస్నాబాద్, జనత న్యూస్:హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్( ఐపిపిబి) మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది.ఈ ఒప్పందం ద్వారా ఆసక్తిగల విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఇంటర్న్‌షిప్ శిక్షణ ఇవ్వనున్నారు.విద్యార్థులు బ్యాంకింగ్ కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందే అవకాశం ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఆసక్తిగల విద్యార్థులు కామర్స్ విభాగాధిపతి డా. వి. చంద్రమౌళి, లెక్చరర్ రమేష్ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ పోస్టల్ బ్యాంక్ మేనేజర్ కె. మధుమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని, విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాల సందర్భంగా పోస్టల్ బ్యాంకింగ్ సేవలు, సైబర్ మోసాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రేవతి, పోస్ట్మాస్టర్ అంజయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

